నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం29
మే 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# యుగపురుషుడు...ఎన్టీఆర్



**-మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**- జిల్లా అధ్యక్షులు అజీజ్ ఆధ్వర్యంలో 101 ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు**
**- టీడీపీ కార్యాలయం, మాజీ మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో సంబరాలు**
**-స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఘన నివాళు లర్పించిన టీడీపీ నేతలు**
**- కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్న నాయకులు**
**- జై ఎన్టీఆర్...జై ఎన్టీఆర్ అంటూ హెూరెత్తిన నినాదాలు**

**నెల్లూరు సిటీ, మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంతోపాటు... గోమతి నగర్‌లోని మాజీ మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో...పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, తాళ్లపాక రమేష్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, నగరాధ్యక్షుడు మామిడాల మధు, మాలేపాటి సుబ్బానాయుడు, కంభం విజయరామిరెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ముందుగా...ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని...కేక్ ను కట్ చేసి...ఒకరికొకరు తినిపించుకున్నారు. జిందాబాద్ తెలుగుదేశం...జై ఎన్టీఆర్...సాధిస్తాం...సాధిస్తాం ఎన్టీఆర్ ఆశయాలను అంటూ నినాదాలు హెూరెత్తించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ... నందమూరి తారక రామారావు 101వ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. ఎలక్షన్ కోడ్ ఉండడం వల్ల... జయంతి కార్యక్రమాలను పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. సినీ రంగంలోనే రాకుండా...రాజకీయ రంగంలోనూ అనేక విప్లవాత్మక మార్పులు ఏకైక నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. అదే విధంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో సేవ చేశారన్నారు. భూమి మీద ఉన్న ప్రతీ ఒక్కరికి కూడు, గుడ్డ, నీడ ఉండాలన్నదే ఆయన ఆశయమన్నారు. ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే కార్యక్రమాలను ఆయన తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమాలను భారత దేశంలోని అన్నీ రాష్ట్రాల్లో అమలవుతున్నాయన్నారు. అదే విధంగా విద్యార్థుల చదువుల కోసం రెసిడెన్షియల్ కాలేజీలను ప్రారంభించింది...లోకల్ బాడీ ఎలక్షన్‌లో రిజర్వేషన్ వంటి వాటిని తీసుకువచ్చింది

మిగతా 2లో

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం



**- ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు**
**- జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం**
**- ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు**
**- రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడి**
**- - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్**

**నెల్లూరు, (మేజర్ న్యూస్)**జిల్లాలో జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో కలెక్టర్ ఎం హరినారాయణన్, ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ సంయుక్తంగా కౌంటింగ్ ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కాలేజీలో జూన్ 4న ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తామన్నారు. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా 8 అసెంబ్లీ నియోజవర్గాలకు కలిపి 7,63,894 పురుషుల ఓట్లు, 7,84,219 మహిళల ఓట్లు, ఇతరుల ఓట్లు 70 మొత్తం 15,48,183 ఓట్లు పోలయ్యాయయని కలెక్టరు వెల్లడిరచారు. జిల్లావ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సర్వీసుఓట్లు 24,223, హెూం ఓటింగ్‌కు సంబంధించి 85 సంవత్సరాల పైబడిన వృద్ధుల ఓట్లు 870, వికలాంగుల ఓట్లు 753 మొత్తం 25846 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదుకాగా, నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి 23,967 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్కైనట్లు కలెక్టర్ వివరించారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఫలితాలు 20 రౌండ్లలో, కావలి ఫలితాలు 23 రౌండ్లు, ఆత్మకూరు ఫలితాలు 20 రౌండ్లు, కోవూరు ఫలితాలు 24 రౌండ్లు, నెల్లూరు సిటీ ఫలితాలు 18 రౌండ్లు, నెల్లూరు రూరల్ ఫలితాలు 21 రౌండ్లు, ఉదయగిరి ఫలితాలు 24 రౌండ్లు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఫలితాలు 21 రౌండ్లలో వెల్లడికానున్నట్లు చెప్పారు. నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా, 4 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నట్లు చెప్పారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 2 టేబుళ్లు ఏర్పాటు చేయగా 3 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నట్లు చెప్పారు. అలాగే కావలికి 2 రెండు టేబుళ్లు 4 రౌండ్లు,

మిగతా 2లో

# పారదర్శక కౌంటింగ్ నిర్వహణకు అందరూ సహకరించండి

**- రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి యొక్క ఏజెంట్స్ సహకరించాలని 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, ఏజెంట్లతో కౌంటింగ్ నిర్వహణపై సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్.ఓ. మాట్లాడుతూ జూన్ నెల 4వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియలో మొదటిగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టనున్నామని తెలిపారు. అనంతరం 8.30 గంటల నుంచి ఈ.వి.ఎం.ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ అధికారులుగా శామ్యూల్, ప్రత్యూషలను ఎన్నికల సంఘం నియమించిందని తెలిపారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ఏజంట్ల కు, కౌంటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అభ్యర్థులు నియమించుకున్న ఏజంట్ల వివరాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి అందించి,117- రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి వారికి సంబంధించిన ఐ.డీ. కార్డులను తప్పనిసరిగా పొందాలని సూచించారు. కనుపర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ వసతి కల్పించామని, పాఠశాల నుంచి కౌంటింగ్ కేంద్రమైన ప్రియదర్శిని కళాశాల వరకు ప్రత్యేక మినీ బస్సుల సౌకర్యం కల్పించామని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే వారందరికీ అన్ని వేళలా అవసరమైన అల్పాహారం , స్నాక్స్, భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల అనుమతి లేనందున, వాటి కోసం ప్రత్యేకంగా మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులు అడిగిన వివిధ సందేహాలను ఆర్.ఓ. నివృత్తి చేశారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, ఏజెంట్లు, కౌంటింగ్ విభాగం సిబ్బంది అందరూ సమిష్టిగా సహకరించుకొని కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆర్.ఓ. ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు, ఏ.ఆర్.ఓ. లు శర్మద, దేవీ కుమారీ, వెంకటేశ్వరరావు, వెంకట రమణ, శామ్యూల్, ప్రత్యూష, నాగేశ్వరరావు, స్వర్ణ, చక్రపాణి పాల్గొన్నారు.

# సర్వేల జోరు... బెట్టింగుల బేజారు



**బుచ్చిరెడ్డిపాలెం( మేజర్ న్యూస్)**2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలను విశ్లేషించి అధికారంలోకి వచ్చే పార్టీ అంచనాలను వేయడానికి పలు సంస్థలు రంగంలోకి దిగాయి. కోట్లకు కోట్ల రూపాయలు కాంట్రాక్టులతో సర్వేల రూపంలో జనాలలోకి జ్వరపడ్డాయి.రాష్ట్రంలో అధికారం లోకి వచ్చేది కచ్చితంగా వైసీపీపార్టీ అని కొన్ని సంస్థలు బాహాటంగా ప్రకటిస్తున్నాయి. వైసిపి అధికారంలోకి రావడం చాలా కష్టం. రాష్ట్రంలో కూటమికి అనుకూలంగా ఉందని కొన్ని సంస్థలు చెబుతున్నాయి. దీంతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి అన్న అంశంపై కొన్ని అనుభవం ఉన్న సంస్థలతో పాటు సీనియర్లు ఫలితాలను విశ్లేషించడం ఆసక్తి కలిగిస్తోంది. ఇదిలా ఉండగా కొన్ని సంస్థలు అధికారం ఎవరికి వస్తుందో కాకి లేక్కలతో వివరించడం కొత్త విమర్శలకు దారితీస్తుంది.2024 ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వస్తుందని కొన్ని సంస్థలు ప్రకటించేశాయి. మరి కొన్ని సంస్థలు కూటమికి అనుకూలంగా ఉందని నియోజకవర్గాల వారీగా వివరిస్తున్నాయి. దీనిని బట్టి చూస్తే అధికంగా నమోదైన పోలింగ్ శాతం దేనికి సంకేతమని రాజకీయ విశ్లేషకులు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. గెలుపు ఓటముల పై ఎక్కడ చూసిన చర్చలు నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుస్తుందని అంశంపై ఎక్కడ చూసినా చర్చలు సాగుతున్నాయి. కూటమి అభ్యర్థులు విజయం సాధ్యమని టిడిపి, వైసిపి పార్టీ ల మధ్య గట్టి పోటీ ఉన్న ఓటుకు నోటు ఓరవడిని బట్టి ఫలితం ఉంటుందని కొందరు అంటున్నారు. దీనిని బట్టి చూస్తే ఓటు వేయుంచుకోవడానికి సరిగ్గా నోట్లు పంచని చోట ఆ పార్టీ విజయం సాధించడం కష్టమని పలువురు అంటున్నారు. ఇటీవల జరిగిన పోలింగ్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులు కనిపించినట్లు స్థానికంగా ఉన్న రాజకీయ వర్గాలు అంటున్నాయి. 2019 ఎన్నికల్లో వైసిపి విజయం కోసం కృషి చేసిన నాయకులంతా 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విజయానికి అంతగా కృషి చేయలేదని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. నియోజకవర్గంలో ఐదు మండలాలలో కొన్నిచోట్ల 2019 లో కనిపించినంత అంకిత భావం వైసీపీ విజయానికి కనిపించ లేదని విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి.కోవూరు నియెజకవర్గంలో టిడిపి విజయానికి అనుకూల పరిస్థితులు ఉన్నా అక్కడ పోల్ మేనేజ్ మెంట్ లో అనుకున్నంతగా కనిపించడం లేదని ఆ పార్టీ చెందిన కొందరు అంటున్నారు. కోవూరు నియోజకవర్గంలో టిడిపి, వైసిపి పార్టీ ల మధ్య గట్టి పోటీ నెలకొనగా ఆరుసార్లు విజయం సాధించిన ప్రసన్న కుమార్ రెడ్డి కి ఈసారి 2019లో కనిపించిన

మిగతా 2లో

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## సర్వేల జోరు... బెట్టింగుల బేజారు

పోలింగ్ సరళి ఇప్పుడు కనపడలేదని స్థానికుల సమాచారం. మొత్తంగా చూస్తే కోవూరు నియోజకవర్గంలో గెలుపుపోటములపై భారీగా బెట్టింగులు సాగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే ప్రధానమైన టీవీ ఛానళ్లు,యూట్యూబ్ ఛానల్, విశ్లేషణలను పరిశీలించిన తర్వాత బెట్టింగ్ రాయుళ్లు కూడా బేజారి ఎత్తుతున్నారు. తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని భారీగా బెట్టింగులు పెట్టగా అదే స్థాయిలో వైసిపి గెలుస్తుందని కొంతమంది వాదిస్తున్నారు. కానీ వైసీపీ తరఫున బెట్టింగులు పెట్టడంలో వెనకాడుతున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే పోలింగ్ ముగిసిన రోజు ప్రగల్బాలు పలికిన కోతల రాయుళ్ల ఇప్పుడు చల్లబడిపోయినట్లు పరిస్థితులు వివరిస్తున్నాయి.

# యుగపురుషుడు... ఎన్టీఆర్

ఎన్టీ రామారావు అని పేర్కొన్నారు. ఇలా ఆయన అనేక సంస్కరణలు తీసుకువచ్చారని... వాటన్నింటిని గత 14 ఏళ్లుగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన యుగపురుషుడని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూడా తీసుకువచ్చింది ఎన్టీఆరేనన్నారు. తాళ్లపాక రమేష్‌రెడ్డి మాట్లాడుతూ... మా దైవం స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ఘనంగా జరుపుకొని ఆయనకి నివాళులర్పించడం జరిగిందన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని...ఆయన స్థాపించిన కలకలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జూన్ 4న విడుదలయ్యే ఫలితాల్లో అన్న ఆశీస్సులతో... తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని రమేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పేదలను ఆదుకున్న ఏకైక నాయకుడు ఎన్టీ రామారావు అని తెలిపారు. అదే కోవలో చంద్రబాబునాయుడు పని చేసి తెలుగుదేశం పార్టీకి ఉజ్వల భవిష్యత్ తీసుకువస్తార న్నారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ....శతాబ్ధి జయంతులను జరుపుకుంటున్నామంటే వారు మహానుభావులు అని...కారజన్ములని... ఆయనే నందమూరి తారక రామారావు అని చెప్పారు. తెలుగుజాతి ఉన్నన్ని సంవత్సరాలు...రాబోయే తరాల వారు కూడా ఎన్టీఆర్‌ని గుర్తు పెట్టుకుంటారన్నారు. తెలుగుజాతికే గౌరవం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. సినీ రంగంలోనే హీరో కాదని...ఆయన నిజ జీవితంలోనూ హీరో అని కొనియాడారు. మళ్లీ ఎన్టీఆర్ ఆశయాలను పూర్తి చేసే ప్రభుత్వం...తెలుగుదేశం ప్రభుత్వం అని...అది కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా జరగబోతుందని ధీమా వ్యక్తం చేశారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ... తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుదిశలా ఎలుగెత్తి చాటిన కారణజన్ముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల గుండె చప్పుడు అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన దివ్య స్మృతికి ఇవే మా ఘన నివాళులు అన్నారు. దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలకు ఆస్తి హక్కు విషయంలో కానీ...రిజర్వేషన్ల విషయంలో కానీ...అనే మార్పులు తీసుకువచ్చిన మహానేత నందమూరి తారక రామారావు అని చెప్పారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నవంటి నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. జూన్ 4న నూతన ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు.

కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... భారతదేశంలోనే తొమ్మిది నెలల్లో పార్టీ పెట్టి... ఇందిరాగాంధీనే గడగడలాడించి అధికారంలోకి వచ్చిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. జూన్ 4న కాబోయే మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నామన్నారు. ఎన్టీఆర్ ఒక దైవసంభూతుడన్నారు. నందమూరి బాలకృష్ణతో ఉన్న అనుబంధం మరువలేనిదన్నారు. నందమూరి కుటుంబం ప్రేమ పొందాలంటే పూర్వ జన్మసుకృతమన్నారు. ఆంధ్రరాష్ట్రంలోనే... నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా డాక్టర్ పొంగూరు నారాయణ భారీ మెజారిటీతో విజయం సాధిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

ఆత్మకూరుకు రెండు టేబుళ్లు 4 రౌండ్లు, కోవూరుకు రెండు టేబుళ్లు 4 రౌండ్లు, నెల్లూరుసిటీకి 2 టేబుళ్లు 4 రౌండ్లు, నెల్లూరు రూరల్‌కు 6 టేబుళ్లు 2 రౌండ్లు, ఉదయగిరికి 2 టేబుళ్లు 4 రౌండ్లు, సర్వేపల్లికి 2 టేబుళ్లు 2 రౌండ్లలో పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు వెల్లడికానున్నట్లు కలెక్టరు చెప్పారు. కౌంటింగ్ అబ్జర్వర్లు కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**మీడియా కేంద్రం ఏర్పాటు**

ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లండించేందుకు ప్రియదర్శిని కౌంటింగ్ కేంద్రంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 70మంది పాత్రికేయులకు మీడియా పాసులు అందించామని, ప్రతిఒక్కరూ తమ పాస్‌ను తప్పకుండా తీసుకురావాలని, పాస్ ఉన్న వారినే కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా పాసులు కలిగిన పాత్రికేయులకు మీడియా సెంటర్ వరకు సెల్ ఫోన్ లకు అనుమతి ఉంటుందని, కౌంటింగ్ హాలు, స్ట్రాంగ్ రూంల వద్దకు సెల్‌ఫోన్లు పూర్తి నిషేధమన్నారు. మీడియా కేంద్రంలో వార్తలు వేగంగా పంపేందుకు కంప్యూటర్లు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. మీడియా వారు విడతలవారీగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లి తిరిగి మీడియా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, టీ, స్నాక్స్ వంటి భోజన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మీడియా కవరేజికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**కౌంటింగ్ రోజున జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు**

- విజయోత్సవ ర్యాలీలు నిషేధం
- కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల పటిష్ట బందోబస్తు
- జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జూన్ 4వ తేదీన జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు కౌంటింగ్ కేంద్రం మూడంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ చెప్పారు. ఎటువంటి డ్రోన్లు ఎగరవేయకుండా కౌంటింగ్ కేంద్రాన్ని రెడ్‌జోన్‌గా ప్రకటించినట్లు చెప్పారు. ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఇందుకు రాజకీయపార్టీలు సహకరించాలని ఎస్పీ కోరారు. పోలింగ్ రోజున ఎటువంటి బందోబస్తు చర్యలు చేపట్టామో అదేతరహాలో కౌంటింగ్ రోజున కూడా స్టేట్, ఆర్మ్‌డ్, సిఆర్‌పిఎఫ్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూలు వరకు మాత్రమే పార్కింగ్‌కు అనుమతి వున్నట్లు చెప్పారు. అబ్జర్వర్లు, అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్ల వాహనాలకు మాత్రం కౌంటింగ్ గేటు ముందు 100మీటర్ల వరకు మాత్రం వాహనాలకు అనుమతి వుందని ఎస్పీ చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ శాంతిభద్రతలకు ఇబ్బందులు లేకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె సదారావు, సమాచారశాఖ ఇంజనీరు ఎ.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లు

**- రాజకీయ పార్టీలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**- జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలు**

**కౌంటింగ్‌ఏజెంట్లు, ముందుగానే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలి**

**- సెల్ ఫోన్లు కౌంటింగ్ హాల్లోకి అనుమతించబడవు**

**- జడ్పీ స్కూలులో వాహనాల పార్కింగ్**

**- రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలి**

**- జిల్లా ఎన్నికల అధికారి ఎం. హరి నారాయణన్**



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాలులో నెల్లూరు పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసిన పలువురు అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలుకానుందని, రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ముందుగానే కౌంటింగ్ కేంద్రానికి చేరు కోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం లోనికి సెల్ ఫోన్లు అనుమతించ బడవని, నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన కేంద్రంలో సెల్ ఫోన్లను డిపాజిట్ లోనికి రావాలన్నారు. అభ్యర్థులు మాత్రం పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్ వద్ద సెల్ ఫోన్ లను డిపాజిట్ చేయాలని సూచించారు. అలాగే కౌంటింగ్ కేంద్రం బయట జిల్లా పరిషత్ హైస్కూల్లో వాహనాల పార్కింగ్ కు ఏర్పాటు చేశామని, వాహనాలను అక్కడి వరకే అనుమతిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థి, ఎలక్షన్ ఏజెంట్ వాహనాలకు మాత్రం ప్రత్యేక పాసులు జారీ చేసి కౌంటింగ్ కేంద్రం ముందు 100 మీటర్ల వరకు వాహనాలను అనుమతిస్తామని చెప్పారు. జూన్ ఒకటో తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా కౌంటింగ్ ఏజెంట్లకు సంబంధించిన వివరాలను ఆర్వోలకు అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ఏజెంట్ ఒకసారి కౌంటింగ్ కేంద్రంలోకి వచ్చిన తర్వాత మళ్లీ బయటకు వెళ్లేందుకు వీలు లేదని, కౌంటింగ్ ఏజెంట్ల రీప్లేస్మెంట్ కూడా అవకాశం లేదన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు అల్పాహారం, భోజనం వంటి అన్ని సౌకర్యాలను కౌంటింగ్ కేంద్రంలోనే కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ ల ఓట్లు లెక్కింపు నాలుగు రౌండ్లు జరుగుతుందని, ప్రియదర్శిని కళాశాల సౌత్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ లో 14 టేబుల్స్ లలో పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్ జరుగుతుందన్నారు. ఏడు సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎంల ఓట్ల లెక్కింపు నార్త్ బ్లాక్ లో జరుగుతుందన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఇంకు పెన్నును తీసుకురాకూడదని చెప్పారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల కౌంటింగ్ ఏజెంట్లను ప్రాధాన్యత క్రమంలో కూర్చునేలా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.

**పటిష్ట పోలీసు బందోబస్తు : ఎస్పీ**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ప్రతిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. బాణాసంచా కాల్చడం, డీజే మ్యూజిక్ లు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలను చేయరాదని, సోషల్ మీడియా పై గట్టి నిగా పెట్టామని, నిబంధనలు అతిక్రమించిన వారిపై 153ఎ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. నెల్లూరు సిటీలో అభ్యర్థులు ఎక్కువమంది ఉన్నందున ప్రత్యేక నిఘ పెట్టామన్నారు. జిల్లాలో కౌంటింగ్ రోజున ఎటువంటి గొడవలు జరగకుండా పూర్తిగా అదుపు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ చెప్పారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు, ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వైఎస్ఆర్సిపి పార్లమెంట్ ప్రతినిధి సుబ్బారెడ్డి, టిడిపి ప్రతినిధి రూప్ కుమార్, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, బీఎస్పీ నుంచి శ్రీరామ్ ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్.ఓ, జె.సి



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ఐ.ఏ.యస్., తో కలిసి 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., పర్యవేక్షించారు. స్థానిక కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణాన్ని వారు మంగళవారం సందర్శించి, జరుగుతున్న ముందస్తు ఏర్పాటు చర్యలను వేగవంతం చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.

# కోవూరు నియోజకవర్గం

## మినగల్లులో ఆరోగ్య సురక్ష



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్** :-మండలంలోని మినగల్లు గ్రామంలో ఆరోగ్య సురక్ష మంగళవారం జరిగింది. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అహ్మద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రజలకు గ్రామంలో వైద్య సేవలు అందించడానికి ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సురక్ష కార్యక్రమం కు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులు వైద్య పరీక్షల నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు పంపడం జరిగిందన్నారు. ఈ సురక్ష శిబిరంలో రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

### మేకపాటి గెలుపు ఖాయం కల్లూరి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి శాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపు ఖాయమని శకునాల పల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు ఆరు నూరైనా నూరు ఆరైనా మేకపాటి గెలుపు ఆపడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ్ సాయి రెడ్డి ఎంపీగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి శాసనసభ్యుడిగా తొమ్మిదో తేదీ ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ఆయన అన్నారు

### పాఠశాలలు పునఃప్రారంభం నాటికి కిట్లు పుస్తకాలు చేరవేయాలి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలో పాఠశాలలు పునః ప్రారంభం నాటికి విద్యాకానుక కిట్లను ఆయా పాఠశాలకు చేరవేయాలని ఆత్మకూరు డివిజన్ డిప్యూటీ డీఈవో గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కిట్ల గోదామును పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కిట్లను గ్రేడింగ్ చేసుకొని తరగతుల వారీగా విభజించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి విద్యా కిట్లు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అంతకుముందు ఆయన పదో తరగతి సప్లమెంటరీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 తోట శ్రీనివాసులు, సీఆర్పీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బహిరంగ వేలం పాటల నిర్వహణ.



**విడవలూరు మేజర్ న్యూస్.** మండలంలోని రామతీర్థంలో వెలసిన రామలింగేశ్వర స్వామి సమేత కామాక్షితాయి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వివిధ అంశాలకు వేలంపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్కే చైతన్య మాట్లాడుతూ కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి విక్రయానికి ఈ సంవత్సరం లక్ష అరవై వేలకు ఆదిలక్ష్మి అనే మహిళ పాటను దక్కించుకుందని తెలిపారు అలాగే రంగులరాట్నం నిర్వహణకు 12 లక్షల 45 వేల రూపాయలకు చలపతి అనే వ్యక్తి పాటను దక్కించుకున్నట్లు తెలిపారు దీంతోపాటు బ్రహ్మోత్సవాల అనంతరం పూజా సామాగ్రి టెంకాయల విక్రయముకు 1,62,500 రామలింగయ్య అనే వ్యక్తి పాటను దక్కించుకున్నారని వెల్లడించారు మరో రెండు వేలంపాట్లను సరైన పాట లేని కారణంగా వాయిదా వేసినట్లు తెలిపారు దీంతోపాటు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయానికి విద్యుత్ దీపాలంకరణకు టెండర్లు నిర్వహించగా శ్రీనాద్ అనే వ్యక్తి 1,74 వేలకు టెండర్ను దక్కించుకున్నారని తెలిపారు అలాగే పాంప్లెట్లు గోడ పత్రికలకు టెండర్లు నిర్వహించగా శ్రీ గణేష్ గ్రాఫిక్స్ వారు ఒక్కొక్కటికి 18 రూపాయలు చొప్పున టెండర్లను దక్కించుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ రామకృష్ణ సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంకురార్పణ



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :-** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు మంగళవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి నెల్లూరు వాస్తవ్యులు శ్రీ కొండ మల్లికార్జున రెడ్డి శ్రీమతి లక్ష్మి దంపతులు శ్రీ వెంకట్ రామ్ శ్రీమతి వైష్ణవిఉభయకర్తలు గా వ్యవహరించారు. గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం త్రిశూలేశ్వర పూజ, రక్షాబంధన పూజ, ఆచార్యదిబుత్విగ్వరుణం, దీక్షా స్వీకారం, యమునా పూజ, మృత్సంగ్రహణం, నవపాలికలయందు చతుర్ద శౌషది స్థాపన (అగ్ని ప్రతిష్ట) దేవీదేవత నవగ్రహ అష్టదిక్పాలక కలశ స్థాపన, దీక్షా హెూమం తదితర కార్యక్రమములు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అధికారి శ్రీ జంజనం శ్రీనివాస్ రావు , దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావఝ్జుల గిరికృష్ణ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి కూలీలకు కూలి రేట్లు పెంచాలి

### సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి



**జలదంకి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధి కూలీలకు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలి రేట్లు పెంచాలని జలదంకి మండల సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి కోరారు. ఉపాధి హామీ పథకం చట్టంలో పొందుపరిచిన విధంగా పనిచేయడానికి పనిముట్లు ఇవ్వాలని, తాగునీరు అందుబాటులో ఉంచాలని వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా మజ్జిగ ఇవ్వాలని తెలిపారు. పనిలో ఉన్న మహిళలకు చిన్న పిల్లలు ఉంటే వారిని చూసుకోవడానికి ప్రత్యేకమైన మనిషి ఏర్పాటు చేయాలని పని జరిగే ప్రాంతంలో పిల్లలకు నీడ ఏర్పాటు చేయాలన్నారు. కూలీలకు ప్రమాదం జరిగితే ప్రథమ శక్తి అందించడానికి సౌకర్యం ఉండాలని ఇలాంటి అనేక విషయాలు ఉపాధి చట్టంలో పొందుపరచగా క్షేత్రస్థాయిలో ఏమాత్రం అమలు కావడం లేదని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలి ఇవ్వాలని పని దినాలు వంద రోజుల నుండి రెండువందల రోజులకు పెంచాలని కూలీలకు చట్టంలో ఉన్న సదుపాయాలన్నీ కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతివారం కూలీలకు కూలీ డబ్బులు పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ పనులు జరుగుతున్న అవినీతిని అరికట్టాలని లేకుంటే రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలతో ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని మాల్యాద్రి తెలిపారు.

## తెలుగుజాతి కీర్తిని ఢిల్లీ స్థాయిలో చాటి చెప్పిన ఎన్టీఆర్

### తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్:-** తెలుగుదేశం వ్యవస్థాపకులు, సినీ నటులు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుజాతి కీర్తిని ఢిల్లీ స్థాయిలో చాటి చెప్పిన నందమూరి తారక రామారావు అని మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను మండల టీడీపి నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమల రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం101వ జయంతి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిని ఢిల్లీ స్థాయిలో చాటి చెప్పిన నేత ఎన్టీ రామారావు అన్నారు. సినీ జీవితంలో రికార్డులు సృష్టించి, రాముడిగా కృష్ణుడిగా అనేక వేషధారణలో నటించి, నటనకు వన్నెతెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎనిమిది నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టి తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని కాపాడడంతోపాటు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలచి, పేదవాడి కడుపు నింపడం కోసం కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారన్నారు. అనేక సంస్కరణలకు రూప కర్తగా వ్యవహరించి, ఢిల్లీ స్థాయికి ఎదిగిన నేత నందమూరి తారక రామారావు అన్నారు. ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ యుగం ఉన్నంతకాలం తెలుగు ప్రజల గుండెల్లో జీవించే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీజనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ నిధులపై కార్యదర్శిని నిలదీసిన ఉలవపల్లి గ్రామస్తులు

### నిధుల వివరాలు తెలపకపోతే

### ఆందోళన చేస్తామన్న గ్రామస్తులు

**చేజర్ల మేజర్ న్యూస్** మండలంలోని ఉలవపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 6 లక్షల రూపాయలు గోల్మాల్ జరిగినట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు.దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి ఉన్నామని కార్యదర్శి పై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడంతో నేడు గ్రామంలో గ్రామ సభకు విచ్చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి నల్లగట్ల చంద్రమౌళిని గ్రామనిధుల గోల్ మాల్ పై సమాధానం చెప్పాలంటూ నిలదీస్తూ మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు ఆందోళన చేశారు.6,07,690 రూపాయలను పంచాయతీ నిధులను గ్రామ సర్పంచి మరియు కార్యదర్శి ఇద్దరు దారి మళ్లించి పంచుకున్నారని ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై కార్యదర్శి సరైన వివరణ ఇవ్వకపోతే ఇక్కడి నుండి వెళ్లేందుకు వీలు లేదంటూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు సుమారు గంటసేపు ఆందోళన చేశారు.గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సుమారు 7 లక్షల రూపాయల నగదును చేయని పనులు చేసినట్లుగా రికార్డులు రాసి గోల్మాల్



చేశారని నిధుల వివరాలను తెలియపరచకపోతే కార్యదర్శి పై చేజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు.కానీ తనకు ఏ పాపం తెలీదని వచ్చిన నిధులను గ్రామ నేతలకే అందజేశానని తాపీగా కార్యదర్శి చంద్రమౌళి సమాధానం చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసింది.గ్రామ అభివృద్ధి కోసం వచ్చిన నిధులను గ్రామ ప్రజాప్రతినిధులకు ఖర్చుల కోసం ఇచ్చినట్లు కార్యదర్శి చెప్పడం విడ్డూరంగా ఉందని వెంటనే పంచాయితీ కార్యదర్శి పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

# .అశేషప్రజల కధానాయకుడు ఎన్టియార్

### విశేషాదరణపొందిన ప్రజానాయకుడు

### -బోలెడు సంస్కరణలు,వినూత్న

### సంక్షేమపధకాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సినీరంగంలో అన్నిరకాల విభిన్నపాత్రలు పోషించి అశేషప్రజాదరణపొందిన కధానాయకుడు, రాజకీయరంగంలో అనేక సంస్కరణలు,అభివృద్ధి,సంక్షేమాలతో విశేషాదరణపొందిన ప్రజానాయకుడు దివంగత ఎన్‌టి రామారావు అని ఆత్మకూరుకు చెందిన తెలుగుదేశం నాయకులు కొనియాడారు.మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని రవితేజకల్యాణమండపంలో దివంగత ఎన్టీ రామారావు 101వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక టిడిపి నాయకులు పెద్దఎత్తున వేడుకగా నిర్వహించారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో చంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, తదితరులు ప్రసంగించారు. తెలుగుజాతి, ప్రతిష్టను,ఖ్యాతిని, గౌరవాన్ని, ప్రాధాన్యతను, దశదిశలా వ్యాపింపజేసి అంతర్జాతీయస్థాయిలో తెలుగువారికి గుర్తింపు లభింపజేసిన యుగపురుషుడు, సినీహీరో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, పార్టీ ఏర్పాటుచేసిన 9నెలలకే అధికారం చేపట్టిన నందమూరి తారకరామారావు అందరిమదిలో చిరస్మరణీయుడని, ఆయనను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. నాయకులంతా తొలుత ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కేక్‌కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్థవ్యస్థంగా ఉన్న తరుణంలో 1982లో సినిమాహీరోగా రాణిస్తున్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా ప్రయాణించి ప్రచారం సాగించి 9నెలల వ్యవధిలోనే వచ్చి,న ఎన్నికల్లో తలపడి అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీయార్‌దేనని వారు పేర్కొన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక భారతదేశ చరిత్రలోఎక్కడా ఎన్నడూ లేని



విధంగా మాండలికవిధానం, ఏకగవాక్షవిధానం, విద్యుత్‌శ్లాబ్‌విధానం, పటేల్,పట్వారి వ్యవస్థ రద్దు తదితర అనేక పాలనాపరమైన సంస్కరణలు తెచ్చి ప్రజలకు పాలన చేరువచేశారని, పేదల సంక్షేమం కోసం 2రూపాయలకే కిలోబియ్యం పథకం, 25రూపాయలకే జనతావస్త్రాలు, పక్కాగృహాలు తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, యువతను రాజకీయంగా ప్రోత్సహించారని, మహిళకు ఆస్థిహక్కు కల్పించారని వారు పేర్కొన్నారు. ఈరాష్ట్ర పాలనలో తనదైన ముద్రవేసుకొని అన్నివర్గాల ఆదరణ పొందిన రామారావు అందరి మదిలో చెరగనిముద్రవేసి చిరస్మరణీయుడుగా నిలిచారని వారు పేర్కొంటూ ఎన్టీయార్ సేవలను కొనియాడారు. ఎన్టీయార్ ఆశయసాధనకు కృషి చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు, ప్రధానకార్యదర్శులు నారా చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌బాబుల సారధ్యంలో టిడిపికి గత వైభవం తెచ్చారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, జిల్లాతెలుయువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకులు ఖాదర్‌బాషా, గంధళ్ళ వేణు(కౌన్సిలర్), గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, మంతు యానాదిరెడ్డి, గోరీషబ్బీర్, తోడేటి వెంకటయ్య, వడ్లమూడి వజ్రమ్మ,రామారావు, కోటేశ్వరి, పయ్యావుల మారుతీనాయుడు, పాలేటి శేషారెడ్డి, తాటిపర్తి పెంచలయ్య, ప్రవీణ్, నాగినేని పెంచలనాయుడు, దాసరి బాలకృష్ణ,మెంటా హజరత్‌బాబు, హయత్‌బాషా, నాగభూషణమ్మ, మంగమ్మ, కొండ్రెడ్డి రమణారెడ్డి, ఖాజావలి, కొత్తపల్లి రమేష్, కొపోల్లు చిన్నపురెడ్డి, తుమ్మల కొండారెడ్డి, కాపా వెంకటసుబ్బయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోరబాలికలు ఆరోగ్యంపట్ల అవగాహన కలిగి ఉండాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**: కిశోరబాలికలు తమ ఆరోగ్యంపట్ల తగిన అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కె.నారాయణమ్మ సూచించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని బి.చిరువెళ్ళలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద రుతుక్రమపరిశుభ్రతాదినంను నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఆమె మాట్లాడుతూ రుతుక్రమసమయంలో తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు, అప్రమత్తత గురించి వివరించారు. ఈ సదస్సులో నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతినెలా రుతుక్రమం, ఆసమయంలో ఉండాల్సిన పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కిశోరబాలికలు ఈదశలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కళావతి, సచివాలయ సిబ్బంది సుబ్బారావు, హరి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.దొరసానమ్మ, కె.దేవసేన, హెల్పర్లు అచ్చమ్మ, అరుణ, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## గొడవలకు పాల్పడితే కఠినచర్యలు -డిఎస్‌పి కోటారెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రక్రియలో భాగంగా జూన్4వతేదీ ఓట్లలెక్కింపు జరుగనుందని, ఎన్నికలకోడ్ జూన్ 6వతేదీవరకు అమలు ఉంటుందని, ఈసమయంలో ఎవరైనా ఏదేని గొడవలకు దిగినా, అల్లర్లను సృష్టంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి హెచ్చరించారు. ఆయన మంగళవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. కౌంటింగ్ సందర్భంగా కానీ, అనంతరం కానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండేలా పటిష్ట చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. ఎవరైనా గొడవలకు దిగినా, గొడవలను ప్రేరేపించినా చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి ఆదేశాలమేరకు డివిజన్ పరిధిలో అన్నిచోట్ల తనఖీలు నిర్వహిస్తున్నామని, ఇతర ప్రాంతాలవారు లేకుండా చూస్తున్నామని, తమ సిబ్బందితో అప్రమత్తంగా ఉన్నామని, ముందస్తు జాగ్రత్తచర్యలు తీసుకున్నామని కోటారెడ్డి పేర్కొన్నారు. ఈసమావేశంలో స్థానిక సి.ఐ జి.వేణు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆత్మకూరులో మేకపాటి గెలుపును ఆపలేరు

## వైసీపీ యువజన నాయకుడు ఎం.సుబ్బారెడ్డి



**మర్రిపాడు మేజర్ న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని మరిపాడు మండలంలోని చుంచులూరు గ్రామ యువజన వైసీపీ నాయకులు ఎం సుబ్బారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మేకపాటి విక్రమ్ రెడ్డి దాదాపు 15 వేల నుండి 25 వేల ఓట్ల మెజారిటీతో భారీగా విజయం సాధించడం ఖాయమన్నారు. జిల్లా ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి 80,000 నుండి 1,20,000 భారీ మెజార్టీతో విజయ ఢంకా మోగించనున్నట్లు ఆయన తెలిపారు. కష్టం చేసుకునే పేదల పార్టీ అయినా వైసీపీ పార్టీ రేపు రాబోయే నాలుగో తారీఖున రాష్ట్రంలోరెండవసారి ప్రభుత్వాన్ని స్థాపించబోతుందన్నారు. పేదలకి పెత్తందారులకు జరగబోయే ఈ యుద్ధంలో పేదలే పెత్తందారులపై భారీ మెజార్టీతో విజయాన్ని సాధించబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుంచులూరు వైసిపి నాయకులు మట్లి కృష్ణారెడ్డి, మట్లి వెంకట్ రెడ్డి, సురభిబోయన వెంకటేశ్వర్లు, ఈదల కొండయ్య, బోటిక శ్రీనివాసులు, కూరాకు కృష్ణయ్య, చిలపోగు శివ, బోటిక వెంకటేశ్వర్లు,కోనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సోమశిల లోని హిల్ కాలనీలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101 జయంతిని ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పెంచలయ్య అన్నారు. కార్యక్రమంలో పొంగూరు మురళి, కొప్పాల నరసింహులు, పార్ధసారథి నాయుడు, ముక్కు పుల్లయ్య, ఉదయగిరి శ్రీకాంత్, పోకల శ్రీనివాసులురెడ్డి, రవి, కాలి చప్పిడి పెంచలయ్య, పెద్ద మస్తాన్, కింగ్స్ వెంకటరమణ ఎన్టీఆర్ అభిమానులు టిడిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్.బి.కె లలో అందుబాటులో సబ్సిడీ విత్తనాలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో 50% సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి పి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. సబ్సిడీ మినహా 44 రూపాయలకు జనుములు, పిల్లి పెసర 67 రూపాయలకు అమ్మడం జరుగుతుందని అన్నారు. మండలంలోని రైతులు ఆర్బికేలను సందర్శించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల రైతులకు సూచించారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్**తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలను వింజమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన చేసి అనతి కాలంలోనే అధికారాన్ని చేపట్టి తనదైన శైలిలో సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని పయనింపచేసిన మహానేతగా పేరు పొందారని తెలిపారు ఆయన జన్మదినోత్సవాన్ని మనం జరుపుకోవడం అదృష్టంగా భావించాలి అని తెలిపారు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మనం పనిచేయడం గొప్ప విషయం అని తెలిపారు ప్రస్తుతం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు నాయకుడు చంద్రబాబు ముఖ్యమైన అవసరమని ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి గా పయనిస్తుందని తెలిపారు త్వరలో జరుగునున్న లెక్కింపు తెలుగుదేశం పార్టీ వైపు ఉంటుందని మన ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ విజేతగా నిలుస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ చల్ల శ్రీనివాసులు యాదవ్ జూపల్లి రాజారావు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి గూడా నర్సారెడ్డి షేక్ ఖాజావలి షేక్ మహబూబ్ బాషా కోడూరు నాగిరెడ్డి గురజాల వాసు గురజాల వెంకటరమణయ్య ఆరికొండ శ్రీనివాసులు గంగ పట్ల వెంగయ్య ఏగినేని శ్రీనివాసులు నాయుడు పాములపాటి మాల్యాద్రి మంచాల శ్రీనివాసులు నాయుడు గణపం సుదర్శన్ రెడ్డి ఎం వెంకటేశ్వర్లు యాదవ్ చల్లా మాల్యాద్రి యాదవ్ పెరుమాళు ృఅంచూరి శ్రీనివాసులు తిరుపతి ఆచారి చిట్టినేని వెంకటేశ్వర్లు సుబ్బరాయుడు ఇతర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

## ఘనంగా నందమూరి తారక రామారావు గారు 101 వ జయంతి వేడుకలు



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి నియోజవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కాకర్ల సురేష్ గారి ఆదేశాల మేరకుస్వర్గీయ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 101జయంతి సందర్భంగా మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం పేదలకు భోజనాల ప్యాకెట్లు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ సురేష్ కొండల్ పంపిణీ చేశారుపలువురు వక్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బొజ్జ నర సింహులు, చింతన బోయినశివకృష్ణ,నల్లి పోగు రాజా నరసింహులు, గూడూరు వెంకటేశ్వరరావు,మా భాష ,సర్దార్, మేస్త్రివెంకటేశ్వర్లు, సయ్యద్ నవాజ్, తుమ్మల కిరణ్ బిజెపి వెంకటేశ్వర్లు, మట్ల రామలక్ష్మణులు, నాగయ్య, గాజుల బాబు, కొండలరావు, హరీష్ యాదవ్, అంకయ్య కాన్స బాలకృష్ణ,బాలఅంకయ్య పాల్గొన్నారు.

# కాకర్ల ట్రస్ట్ కార్యాలయంలో నందమూరి శతజయంతి ఉత్సవాలు





**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలో బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలో ఉన్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అయిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి జిల్లా కార్యనిర్వ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ ల ఆధ్వర్యంలో ట్రస్ట్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎన్టీఆర్ జన్మదిన కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు చలనచిత్ర సేవలోనే గగన తారగా వెలుగొందారని అదేవిధంగా రాజకీయంలో ప్రవేశించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే అధికారాన్ని చేపట్టిన మహానేతగా పేరుపొందారన్నారు అలాంటి మహా నేత స్థాపించిన పార్టీలో ఈనాడు మనం పని చేయడం మన అదృష్టంగా భావించాలన్నారు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు నందమూరి తారక రామారావు తన పాలనా కాలంలో మండలవ్యవస్థను తీసుకువచ్చారని అదే విధంగా జనతా వస్త్రాలు పింఛను రేషన్ తదితర కార్యక్రమాలను సంక్షేమ పథకాలుగా రూపొందించి పేద ప్రజలను ఆదుకున్నారని వారన్నారు సంక్షేమ అభివృద్ధి భాగాలుగా అమలుపరచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు ఆ మహనీయుడు చూపిన బాటలోనే మనం నడిచి ఆయన స్థాపించిన పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు మనందరం సంసిద్ధులమై కలిసికట్టుగా పనిచేసే సైనికులుగా ఉన్నందున అందరికీ ధన్యవాదాలు తెలిపారు అలాగే మున్ముందు కూడా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అందరం కలిసి ఒకే తాటిపై నిలిచి అభివృద్ధి అనే బాటలోనే నడవాలని అందుకు క్రమశిక్షణ కలిగిన నాయకులుగా కార్యకర్తలుగా మనం ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జూపల్లి రాజారావు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి గూడా నర్సారెడ్డి గణపం సుదర్శన్ రెడ్డి గురజాల వెంకటరమణయ్య గురజాల వాసు వై శ్రీనివాసులు నాయుడు ఎమ్మెస్ నాయుడు షేక్ ఖాజావలి గంగపట్ల హజరత్ గంగ పట్ల వెంగయ్య ఆరి కొండ శ్రీనివాసులు పి మాల్యాద్రి ఏ శ్రీనివాసులు తిరుపతి ఆచారి సిహెచ్ వెంకటేశ్వర్లు ఎం వెంకటేశ్వర్లు కూనల వెంకటేశ్వర్లు బిజెపి మండలాధ్యక్షుడు దేగ మధు యాదవ్ జనసేన మండలాధ్యక్షులు బండారు సత్యనారాయణ ఇతర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, అభిమానులు ట్రస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# శ్రీనివాసుని కళ్యాణం చూతము రారండి





**వింజమూరు మేజర్ న్యూస్** శ్రీ శ్రీనివాసుని కళ్యాణం చూద్దాం రారండి కనులారా కనరండి అంటూ భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిరుమల నగర్ లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఉత్సవాన్ని కనులారా తిలకించారు స్వామివారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కళ్యాణ కార్యక్రమాన్ని జరిపించారు ఎం రవి ఎం దివ్య కుమారుడు మనిశ్విన్ రెడ్డి కుమార్తె భవిష్య నందన బావమరిది మేకల విష్ణువర్ధన్ రెడ్డిల ఉభయ దాతలుగా కళ్యాణ ఘట్టం నిర్వహించారు ఉదయాన్నే ఉభయ దాతలు స్వామివారి పూజా సామాగ్రిని మేళ తాళాలు భాజా భజంత్రీల నడుమ ఆలయానికి చేర్చారు ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల చార్యులు కుమారాచార్యులతో పాటు వారి బృందం స్వామివారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేక కార్యక్రమము జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారిని అమ్మవారి లను సర్వాంగ సుందరంగా సుగంధ పరిమళ పుష్ప మాలలతో అలంకరించి కళ్యాణ వేదికకు చేర్చారు వేదోక్తకంగా కళ్యాణ ఘట్టం శాస్త్రవిధిన జరిపించారు హిందూ సంప్రదాయ పద్ధతిలో స్వామివారికి అమ్మవార్లకు కంకణ ధారణ చేయించారు తదుపరి రక్షాబంధనం చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు గుణజీర ధారణ గావించి మంగళసూత్రాన్ని భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు మంగళ ధారణ అనంతరం ముత్యాల తలంబ్రాలను పోశారు వేదమంత్రాలతో తలంబ్రాల ఘట్టాన్ని ముగించారు వేద పండితులు భక్తులు స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణ ఉత్సవాన్ని జయప్రదంగా జరిపించారు

# జామాయిల్ తరలింపును అడ్డుకున్న అధికారులు



**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని కొండాయపాళెం రెవెన్యూ పరిధి సర్వరాబాదు గ్రామ సమీపంలో ప్రభుత్వ భూముల్లో జామాయిల్ కర్రను నరికి అక్రమంగా తరలిసు న్నారని గ్రామస్తులు పిర్యాదు చేయడంతో రెవెన్యూ, పోలీసు అధికారులు అడ్డుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. కొండాయపాళెం రెవెన్యూ పరిధిలోని 356-1, 2, 957-1,2,3, 858-1,2,3 సర్వేనెంబర్లలో 29.77 ఎకరాల భూమి కలదు. ఆ భూమి ఆన్లైన్లో స్థానికేతరులు, ఉద్యోగుల పేర్లపై ఉంది. అయితే రెవెన్యూ రికార్డుల్లో ఏలాంటి పేర్లు లేవు. ఆయా భూములను ఓ వ్యక్తి లీజుకు తీసుకొని గత కొన్నేళ్ల నుంచి జామాయిల్ సాగు చేస్తున్నారు. ఇటీవల ఓ వ్యక్తికి జామాయిల్ విక్రయించడంతో అతను కూలీల ద్వారా జామాయిల్ నరికి తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఈ విషయమై గ్రామస్తులు అదికారులకు పిర్యాదు చేయడంతో వీఆర్వో వెంకట్, ఏఎస్ఐ శ్రీనివాసులు సంప స్థలానికి చేరుకొని జామాయిల్ నరికివేతను అడ్డుకుని లారీ, ఆటోను స్టేషన్కు తరలించారు. ఈ విషయమై తహసీల్దారు నెహ్రూబాబును వివరణ కోరగా గ్రామస్తుల ఏర్యాదు మేరకు జామాయిల్ తరలింపును అడ్డుకున్నాం. గతంలో అవి చుక్కల భూములు, పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొంటాం.



## పార్టీ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి టౌన్ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని ఎలక్షన్ కమిషనర్ ఆదేశానుసారం ఉదయగిరి పోలీస్ శాఖ స్థానిక వైసీపీ నాయకుల తో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు వైసీపీ నాయకులకు నోటీసులు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్, జిల్లా వర్క్ బోర్డు డైరెక్టర్ గడాల్చి యస్ దాని, పంచాయతీ వార్డ్ నెంబర్లు ఉప్పుటూరి శీను, జెబి తదితరులు పాల్గొన్నారు

## కావలి నియోజకవర్గం

### బోగోలు లో నందమూరి తారక రామారావు 101'వ జయంతి.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101'వ జయంతి వేడుకలు పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు వెంకటేశ్వర్లరెడ్డి,లేలపల్లి సుధీర్,పైడి హర్ష, రంగయ్య తిరుపతయ్య,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### నందమూరి తారక రామారావు కి ఆవుల సురేష్ ఘన నివాళి.



**బోగోలు మేజర్ న్యూస్:**బోగోలు మండలం బాలకృష్ణ ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల సురేష్ నందమూరి కుటుంబానికి వీరాభిమాని నందమూరి తారకరామారావు 101'వ జయంతి సందర్భంగా హైదరాబాదులో ఆయన సమాధి వద్ద ఘన నివాళులు అర్పించారు.ఆవుల సురేష్ తో పాటు నందమూరి ఫ్యాన్స్ మరియు వింజమూరు మండలం నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

### ఏజంట్ల నియామకాన్ని పూర్తి చేసుకోవాలి.

**ఉదయగిరి మేజర్ న్యూస్.**సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వచ్చేనెల 4వ తేదీన నెల్లూరులోని ప్రియదర్శిని కళాశాలలో జరిగే ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులు వారి వారి కౌంటింగ్ ఏజంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో పాటించాల్సిన నియమనిబంధనలను వివరించారు. నియోజకవర్గానికి సంబంధించి 14 టేబుళ్లు ఏర్పాటు చేసి 24 రౌండ్లలో కౌంటింగ్ను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో నె హ్రూ బాబు పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను పండుగలా జరుపుకున్న టిడిపి నాయకులు.





### భారీ కేక్ ను కట్ టిడిపి నాయకులు. ప్రజలే దేవుళ్ళుగా నమ్మిన మహానుభావుడు ఎన్టీఆర్.

**కావలి మేజర్ న్యూస్:** స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు నూట ఒకటవ జయంతి వేడుకలను కావలి ఎన్డీఏ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా పండుగ లా కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. జయంతి సందర్భంగా ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి టిడిపి కార్యకర్తలకు అభిమానులకు పంచి సంబరముగా జరుపుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రజలకు మంచి పరిపాలనను అందించారు. సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్ అని వారు తెలిపారు. ఎన్నో చిత్రాల్లో నటించి ప్రజలను మెప్పించాడని, ఆంధ్రుల ఖ్యాతిని దేశ విదేశాల్లో విస్తరింప చేశాడని, ఆయన సేవలను ఆయన నటనను కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ఆయన కలలను సహకారం చేస్తూ ఈరోజు నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు నడుతున్నారని వారు తెలిపారు. అంతేకాకుండా యావత్ ప్రపంచం తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి పోయిన మహనీయుడు . సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని నమ్మిన మహానుభావుడు ఎన్టీఆర్ అని వారు తెలిపారు. ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి పేదల పాలిటపెన్నిధి, ఆపద్బాంధవుడులా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజల చేత జేజేలు కొట్టించుకున్న ప్రజాభిమానాన్ని పొందిన సామాజిక విప్లవ నాయకుడు ఇలాంటి మహానుభావుడు నూటికో కోటికో పుడతారు పుణ్యపురుషులు, ఆయన గొప్పతనాన్ని ఆయన చలనచిత్రంలో నటించిన నటనను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు నందమూరి, నారా వంశాభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన డిఎస్పి



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుంది. జూన్ 4వ తేదీన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కావలి డిఎస్పి వెంకటరమణ తెలిపారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ఎన్నికల అధికారి ఎం హరి నారాయణ మరియు జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీస్ సూచనల మేరకు గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ రోజున గెలిచిన అభ్యర్థులు ఎవరు కూడా ర్యాలీలు, బాణసంచా, మరియు సభలు, సమావేశాలు నిషేధమని వారు తెలిపారు. ఓడినవారు స్పోర్టివ్ గా తీసుకొని ప్రశాంత వాతావరణము లోనే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని వారు తెలిపారు. అలాగే జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉందని 30 యాక్ట్ కూడా అమలులో ఉన్నందున ప్రజలు ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకొని చట్టాలకి లోబడి ఉండాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే రౌడీ షీట్లను, అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న కొందరిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. నిత్యం పోలీస్ నిఘా నీడలో కొనసాగుతుందని, కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీసులు ప్రత్యేక బలగాలు కూడా మోహరించినట్లు ఎక్కడ కూడా ఏ అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### నందిపాడు సెంటర్ లో శ్రీ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు



**దుత్తలూరు మేజర్ న్యూస్.**దుత్తలూరు మండలం నందిపాడు సెంటర్ లోని దుత్తలూరు రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో జూన్ 01 వ తేది శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 1 వ తేది శనివారం ఉదయం స్వామి వారి అభిషేకం,ప్రత్యేక అలంకరణ,మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం జరుగును.సాయంత్రం శ్రీ అభయాంజనేయ స్వామి గ్రామోత్సవం జరుగును.చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కార్యనిర్వహకులు తెలిపారు.

### పాలీసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం

నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్) పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సులో ప్రవేశం పొందేందుకు పాలిసెట్లో అర్హత సాధించిన విద్యార్థులకు సోమవారం నుండి జూన్ మూడవ తేదీ వరకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు పాలీసెట్ కౌన్సిలింగ్ కోఆర్డినేటర్ ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు పాలిటెక్నిక్ లో ప్రవేశం కోరుకునే విద్యార్థులు తొలుత ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని బిసి,ఓసి విద్యార్థులు అయితే రూ 700 ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులైతే రూ 250 చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు మరింత సమాచారం కొరకు వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లేదా https// appolycet. nic. in వెబ్ సైట్ ను సంప్రదించాలని కోఆర్డినేటర్ రాంప్రసాద్ తెలిపారు

### పోలేరమ్మకు పొంగళ్లు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని ఆర్లపడియ గ్రామంలో మంగళవారం గ్రామదేవతైన పోలేరమ్మకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నిర్వహించారు. మహిళలు పొంగళ్ల సామాగ్రిని నూతన బుట్టల్లో ఉంచుకొని డప్పు వాయిద్యాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా సమీపంలో ఉన్న ఆలయానికి చేరుకొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో పొంగళ్లు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం చెల్లించారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో గ్రామం వర్ధిల్లాలని అమ్మవారికి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలుఅందచేశారు.

### మండలం లో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంది:ఎస్సై నాగార్జున రెడ్డి



**సంగం..మేజర్ న్యూస్.**చట్టాన్ని ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్సై నాగార్జున రెడ్డి కౌంటింగ్ రోజున ర్యాలీలు,సభలు,సమావేశాలకు అనుమతిలేదు: ఎస్సై నాగార్జున రెడ్డి .కౌంటింగ్ రోజున బాణా సంచాలు కాల్చిన,విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. నాయకులు ,ప్రజలు పోలీస్ లకు సహకరించాలి.

# సర్వేపల్లి నియోజకవర్గం

## నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు



**పొదలకూరు మేజర్ న్యూస్..**పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతినీ ఘనంగా నిర్వహించారు. ముందుగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పొదలకూరు పట్టణ, మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరు మల్లికార్జున నాయుడు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు అంటే తెలియని తెలుగు వారెవరు ఉండరంటే అతియో శక్తి కాదేమో ,ఆయన నటుడిగా, నాయకుడుగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు .రాముడు ,కృష్ణుడు అంటే చాలామందికి గుర్తొచ్చేది ఆయన రూపమే .అన్నగారు అని అందరూ ఆప్యాయంగా పిలుచుకునే వ్యక్తి నందమూరి తారక రామారావు, ఆయన సినీ, రాజకీయ రణరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తనకంటూ ఒక శ కాన్ని సృష్టించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరాడంబరంగా ఎన్టీఆర్ 101వ జన్మదిన వేడుకలు




**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :**తోటపల్లి గూడూరు మండల పరిధిలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జన్మదినవేడుకలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనలను అనుసరిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనను అభిమానులు స్మరించుకుంటూఅటు నటుడిగా.. ఇటు రాజకీయ నాయకుడిగా ప్రత్యేకత చాటుకున్న ఎన్టీఆర్ మరణించి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉన్నారని అన్నారు.ఎన్టీఆర్ జయంతి.. వర్ధంతి వేడుకలను తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఘనంగా నిర్వహిస్తూ ఆయన సేవలను నిరంతరం గుర్తు చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పూనమల్లి రామారావు,పూనమల్లి వెంకయ్య, పనబాక శీనయ్య, కోవెరపాళెం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ లింకేజీ రుణాలపై ఆడిటింగ్.



**ముత్తుకూరు, మే 28 (మేజర్ న్యూస్)** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన బ్యాంక్ లింకేజీ రుణాలపై మంగళవారం మండల కేంద్రం సంఘమిత్ర కార్యాలయంలో ఆడిటింగ్ జరిగింది. ఈ సందర్భంగా అధికారులు నిర్వహించిన ఆడిటింగ్ ప్రక్రియలో రికార్డులు పరిశీలించారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలపై ఆడిటింగ్ చేయడం జరిగింది. 766 స్వయం సహాయక సంఘాలకు సుమారు 67 కోట్లు బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు గుర్తించారు. సమగ్రంగా జరిగిన ఆడిటింగ్ లో రికార్డు నమోదు చేయడం జరిగింది. ఆ శాఖ అధికారులు, స్వయం సహాయక సంఘాలు సహకారం అందించినాయి.

# పేదలు కోసం స్థాపించిన పార్టీ టిడిపి.




## ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు.

**ముత్తుకూరు ,మే 28 (మేజర్ న్యూస్)** బడుగు బలహీన వర్గాల కోసం నిర్మాణాత్మకంగా ఏర్పాటైన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున్ యాదవ్ , పట్టణ అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్ , తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు , మత్స్యకార సంఘం నాయకులు ఏడుకొండలు, వివిధ గ్రామాల కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. టిడిపి సిద్ధాంతాలు పేదవాళ్లకు మేలు చేయడమే అన్నారు. ఎన్టీఆర్ పరిపాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీసిందని ఆయన పేర్కొన్నారు. జరిగిన ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భారీమెజార్టీతో విజయం సాధిస్తారని మండల పార్టీ అధ్యక్షులు తెలిపారు. కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోడ్ అమల్లో ఉండగా ఓటర్లకు డబ్బులు పంచడం తప్పు కదా



## పొదలకూరు మండల వైసీపీ నాయకులు

**పొదలకూరు మేజర్ న్యూస్..** ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఒటర్లకు డబ్బులు పంచడం తప్పు కదా రాజకీయాల్లో రెండు సార్లు మంత్రి గా చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి ఎన్నికలు అప్పుడే గిరిజనులు గుర్తు వస్తారని వైఎస్సార్ సీపీ నాయకులు ఆరోపించారు.. నెల్లూరు జిల్లా పొదలకూరులోని వైఎస్సార్ సీపీ నాయకులు వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా వాకాటి శ్రీనివాసులు రెడ్డి, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డబ్బులు పంచుతూ అడ్డంగా దొరికిపోయారని ఎద్దవా చేశారు..ఐదేళ్లుగా గుర్తుకురాని గిరిజనులు ఎన్నికలు అప్పుడే గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు.. అభివృద్ధి గురించి కూడా టీడీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో గ్రామాల్లో మట్టిలేని సిమెంట్ రోడ్లు ప్రతి వీధికి వేశరన్నారు. కరోనా సమయంలో పట్టణ ప్రజలు ఇంట్లో నుంచి బయటికి రాలేని పరిస్థితుల్లో ప్రతి ఇంటికి పెద్దబిడ్డగా నిలబడి నిత్యవసర సరుకులు అందజేశారు. మీ నాయకుడు ఇంట్లో నుంచి బయటికి రాకుండా భయపడిబెంగళూరుకు వెళ్లి తలదాచుకున్నారు.టీడీపీ ప్రభుత్వంలో రైతులు సాగు నీరు కోసం పోలీస్ స్టేషన్ లకు,కాలువలు మీద వెళ్లి ఘర్షణలకు దిగే వాళ్లని, అటువంటిది మా ప్రభుత్వం వచ్చాక చెరువుల కు పుష్కలంగా నీరు ఉండడంతో రైతులు సాఫీగా పంటలు పండించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోణం బ్రహ్మయ్య, పెద్దమల్లు రమణారెడ్డి, గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, వాకాటి శివారెడ్డి,షేక్ అంజాద్, శ్రీనివాసులు రెడ్డి, హరి ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన కోడి మాంసం కూరగాయ ధరలు

## విస్తు పోతున్న వినియోగదారులు





**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)** ఏం కొనేటట్టు లేదు.... ఏం తినేటట్టు లేదు అని ఓ సినీ గేయ రచయిత రాసిన పాట నేడు నిజమనిపిస్తుంది రోజురోజుకి ఎండల తీవ్రతతో పైన భానుడి భగభగ క్రింద కోడి మాంసం కూరలతో వినియోగదారుడు విలవిల లాడిపోతున్నాడు వారం పది రోజుల క్రితం రూ 20 ,30, 40 రూపాయలు ఉన్న కూరగాయ ధరలు అమాంతంగా రూ 60 ,70, 80, 90 రూపాయలకు చేరటంతో వినియోగదారుడు బిత్తల చూపులతో బిక్కు బిక్కుమంటూ కొనుక్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు ఒక్క నెల రోజుల్లోనే టమోటా 25 రూపాయలు పచ్చిమిర్చి 40 రూపాయలు బీరకాయ బెండకాయలు 50 రూపాయలు పెరగటంతో వినియోగదారుడు వెలవలలాడిపోతున్నాడు అసలే ఎండాకాలం భానుడి సెగతో బయటికి రాలేని జనాలు కూరగాయ ధరలతో మరింత బేజారు అయిపోతున్నారు అటు చూస్తే కోడి మాంసం ధర కొండెక్కి కూర్చుంది కిలో బాయిలర్ రూ 300 స్కిన్ లెస్ చికెన్ రూ 330 రూపాయలు ఉండటంతో అటుపక్క కూరగాయలు ఇటుపక్క కోడి మాంసం ధర కొండెక్కి కూర్చుందని వినియోగదారుడు వ్యంగ్యంగా విస్తు పోతున్నాడు అధికారులు ఈ ధరలపై కాస్త దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు




**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్ )** ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ జువాలజీ హిస్టరీ పరీక్షలు ప్రశాంతంగా మంగళవారం నిర్వహించారు ఈ పరీక్షలకు మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 13575 మందికి గాను 1370 మంది విద్యార్థులు హాజరైనారు ఒకేషనల్ విద్యార్థులు 249 మందికి గాను 218 మంది విద్యార్థులు హాజరయ్యారు మధ్యాహ్నం రెండవ సంవత్సరం మాథ్స్ 2 జువాలజీ టు హిస్టరీ టు పరీక్షలకు ప్రశాంతంగా నిర్వహించగా రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1752 మందికి గాను 1670 మంది విద్యార్థులు హాజరైనారు ఒకేషనల్ విద్యార్థులు 230 మంది గాను 25 మంది విద్యార్థులు హాజరైనట్లు శ్రీనివాసరావు తెలిపారు మొత్తం 40 కేంద్రాలను స్క్వాడ్ తనిఖీలు చేపట్టిందని విజిట్ చేయడం జరిగిందని వారు తెలిపారు

## ఆదాల హిమబిందు జన్మదిన సందర్భంగా గీతామయిలో అల్పాహారం పంపిణీ




**నెల్లూరు రూరల్( మేజర్ న్యూస్)** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తెల హిమబిందు జన్మదిన సందర్భంగా జిమ్ వంశీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని గీతామయి వృద్ధాశ్రమంలో మంగళవారం ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంశీ మిత్ర బృందం పాల్గొన్నారు ఈ సందర్భంగా హిమబిందుకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# మర్రిపాడులో జోరుగా కల్తీ పెట్రోల్

- విచ్చలవిడిగా లూజు విక్రయాలు

- మరమ్మతులకు గురవుతున్న వాహనాలు

-పత్తాలేని విజిలెన్స్ అధికారులు

-నష్టపోతున్న వాహనదారులు




**మర్రిపాడు మేజర్ న్యూస్ :** జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు మండలంలో కల్తీ పెట్రోల్ వ్యాపారం జోరుగా సాగుతోంది. మండలంలో పలుచోట్ల లూజు విక్రయాలు సాగుతుండడంతో వారి వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఫలితంగా వాహనాలు మరమ్మతులు గురై వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు కూడా తనిఖీలు చేపట్టక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే...

జిల్లాలోని మర్రిపాడు మండలంలో లూజు విక్రయాల ద్వారా కల్తీ పెట్రోల్ జోరుగా సాగుతోంది. మండలంలో ప్రధాన జాతీయ రహదారుల్లో తప్ప మిగతా ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు లేనందున లూజు విక్రయాలు సాగించడం వ్యాపారస్తులు మొదలుపెట్టారు. దీంతో కల్తీ వ్యాపారం జరుగుతుందని పలువురు వాహనదారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని డిసిపల్లి నందవరం కూడలి మర్రిపాడు ప్రాంతాల్లో తప్ప పెట్రోల్ బంకులు మరి ఎక్కడా లేవు. ఇదే ఆసరాగా చేసుకుని ముందుకు వెళు న్నారు. మండల పరిధిలోని కృష్ణాపురం చుంచులూరు కదిరి నాయుడు పల్లి పడమటి నాయుడు పల్లి సింగనపల్లి బాట బూదవాడ సన్ను వారి పల్లి పెగళ్లపాడు తదితర గ్రామాల్లో ఈ లూజు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో పనికి ధర కన్నా పది రూపాయలు అదనంగా కల్తీని సాగిస్తున్నారు. ఈ కల్తీ పెట్రోల్ తో వాహనదారులు ఎత్తిపోతున్నారు. ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలు వాడుతున్నప్పటికీ ఆ పెట్రోల్ ఎక్కువ శాతం వీటికి వినియోగించేస్తున్నారు. ఆ పెట్రోల్ పట్టుకున్న వెంటనే ఏదో ఒక ప్రాంతం వద్ద మరోమ్మతులు గురై ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఎప్పుడైనా ఎక్కడికైనా వెళ్ళినప్పుడు ఆ బంకుల్లో పట్టుకుంటే తప్ప మిగతా రోజుల్లో ఇంటిపట్టునే ఉంటున్నప్పటికీ లూజు విక్రయాల వద్దకు పోక తప్పడం లేదు. ఎక్కువ శాతం రైతులు ఉన్నందున మండల కేంద్రానికి వెళ్లి పెట్రోలు పట్టించుకోవాలంటే మరో లీటర్ అదనంగా కావాలి. అందువలన లూజు విక్రయాలను ఆచరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంబంధిత విజిలెన్స్ అధికారులు ఏ రోజున దాడులు నిర్వహించిన పాపాన పోలేదు. దీంతో ఆ విక్రయదారుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండలంలో పలు గ్రామాల్లోని లూజుగా దుకాణాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

# ఆగని అక్రమ ఇసుక రవాణా

## చోద్యం చూస్తున్న అధికారులు



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పెన్నా తీరా పరివాహక ప్రాంతాల నుండి ఇసుక అక్రమ రవాణా ఏదేచ్ఛగా కొనసాగుతోంది. సంబంధిత అధికారులు విషయం తెలిసిన ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. నేపథ్యంలో ఇసుక మాఫియా విచ్చలవిడిగా ఇసుక దోపిడీకి పాల్పడుతోంది. అర్ధరాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా పదుల సంఖ్యలో వాహనాల లో ఇసుకను తరలిస్తున్నారు. సోమశిల నుండి శంకర నగరం వరకు పలు పార్టీల నాయకుల అండదండలతో ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. సెబ్, విజిలెన్స్ అధికారులు ఒక్కో వాహనం నుంచి కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారన్న విమర్శలు బాహాటంగానే వినవస్తున్నాయి.పోలీసులు సైతం అక్రమ రవాణాను చూసి చూడనట్లు వ్యవహరించడంపై సర్వత్ర అనుమానాలు రేగుతున్నాయి. ఇప్పటికే పెన్నాలోని విలువైన నాణ్యత కలిగిన ఇసుకను దుండగులు అడ్డగోలుగా అమ్ముకుని పంచాయతీకి రాయల్టీల పేర రావలసిన మొత్తాన్ని మింగేస్తున్నారు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇకనైనా అధికారులు మామూళ్ల మత్తు వీడి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రాజెక్టు అద్వాన పరిస్థితుల మార్పు

## సూర్య కథనానికి స్పందన



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** సోమశిల ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు చెత్త చెదారంతో అధ్వానంగా ఉన్నాయంటూ సూర్య కథనానికి అధికారులు స్పందించారు. వ్యర్థాలతో పాటు, పిచ్చి మొక్కలను, ముళ్ళపోదలను పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టు పరిసరాలు ఎటువంటి వ్యర్థాలు లేకుండా శుభ్రంగా ఉన్నందుకు పర్యాటకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది కొరత వేధిస్తున్న కనీసం నెలలో రెండు సార్లు అపరిశుభ్ర పరిస్థితులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సర్వత్ర కోరుతున్నారు.

## ఆన్లైన్ పద్ధతిలో మొదట విడత కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఆన్ లైన్ పద్ధతిలో సిబ్బందిని కేటాయిస్తూ మొదట విడత కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ నిర్వహించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో అన్ని నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఆన్లైన్ లో కౌంటింగ్ సిబ్బంది కేటాయింపునకు సంబంధించి మొదటి విడత రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, ఎన్ఐసి జిల్లా సమాచార అధికారి సురేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# గీత దాటితే తాటతీస్తాం




- అల్లర్లకు పాల్పడితే షీట్లు ఓపెన్ చేస్తాం

- ఎన్నికల్లో గెలుపు ఓటమి అనేవి సర్వసాధారణం

- గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తిలాగా తీసుకోండి

**నెల్లూరు క్రైం, మేజర్ న్యూస్** ఎన్నికల కౌంటింగ్ రోజు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె హఫీజ్ హెచ్చరించారు.నెల్లూరు నగర డీఎస్పీ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించి నగర డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి2024 సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ ప్రక్రియ మొదలు కాబోతున్నందున కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టునెల్లూరు నగర్ డిఎస్పీ కార్యాలయంలో నగర డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,రూరల్ డిఎస్పీ వీరాంజనేయులు రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అలాగే నెల్లూరు జిల్లా ఎన్నికల అధికారి ఎం హరి నారాయణ, జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజు సూచనల మేరకు గట్టి బందోబస్తు చర్యలు ఏర్పాటు చేశామని ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ రోజున గెలిచిన అభ్యర్థులు ఎవరో కూడా ర్యాలీలు చేయడం బాణాసంచార కాల్చడం సభలు సమావేశాలు ఏర్పాటు చేయడం నిషేధమని ఓడినా కూడా స్పోర్టివ్ గా తీసుకుని ప్రశాంత వాతావరణంలోనే ఉండాలని జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉందని అలాగే 30 యాక్ట్ కూడా అమలులో ఉన్నందున ప్రజలు దీన్ని దృష్టిలో పెట్టుకుని చట్టాలకు లోబడి మసులుకోవాలని జిల్లాలో ఇప్పటికే రౌడీషీటర్లను అల్లర్లకు పాల్పడే అవకాశం ఉన్న కొందరిని బైండోవర్ చేశామని నిత్యం పోలీసునిగా కొనసాగుతుందని కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బలగాలను కూడా మోహరించాము అని నెల్లూరు నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి మీడియా సమావేశంలో వివరించారు.

# కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కు కాళికామాత ఆశీస్సులు అందజేత



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరురూరల్ అసెంబ్లీని యోజకవర్గం తెలుగుదేశం పార్టీఅభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు అత్యధిక మెజార్టీతో గెలవాలని మిర్యాలగూడ చేర్యాల వద్ద వేంచేసి ఉన్న కాళికా అమ్మవారి వద్ద పూజలు నిర్వహించి చిత్రపటంను మంగళవారం కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి బహుకరించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మూడవ డివిజన్ చైర్మన్ షేక్ బాషా ఆధ్వర్యంలో ఆయనను వారి స్వగృహంలో కలసి విజయం సాధించాలని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు